


## వడలి రాధాకృష్ణ

ఆయన కోసమే కాదు, ఆయన వెనక దాగి ఉన్న మధురమైన జ్ఞాపకాల దొంతరల్ని త్రవ్వుకోవడానికి కూడ వెళుతున్నాను. ఆయన్ని చూసి కొన్ని దశాబ్దాలు గడిచిపోయాయి. ఏదో శృతిమూర్తి గారి మాట తీసెయ్యలేక వెళుతున్నాననేది ఒక కారణం మాత్రమే. మొదట్లో నేను బాగానే ఉన్నాను. కానీ రాను రాను ఏదో అనుభూతుల అలజడికి లోనవుతున్నాను. బహుశా మనిషిజీవితం అంటే అలానే ఉంటుందేమో !

ఓ ఆప్యాయత అనదగ్గ అంశ దగ్గర ఆగిపోతోంది నా ఊహ. అసలు మారుతనం అంటూ ఎరుగని 'మనీషి' ఆయన. ఊహ తెల్సిన తరువాత విభిన్న దృక్కోణాలలో ఎప్పుడూ ఓలలాడే నేను ఓ విచిత్రమైన హృదయలాస్యాన ఇమిడి ఉన్నాను. మరుపు రాకూడని మనిషి నాయుడయ్య, కానీ ఈ మధ్య కాలంలో నా తలపుల దొంతరలలోంచి ఆ మంచి వ్యక్తిత్వం తొలగి పోవడం యాదృచ్ఛికమే మరి. ఒక్కోసారి అనునయాల తాలూకు నేపథ్యం మనిషిగా... మానవత్వపు ఛాయకు సిసలైన సాక్షిగా నిలిచి నన్ను అలరిస్తోంది.

అంతలోనే 'నేను' అన్న నాలోని హృదయ వేదన ఉప్పొంగి నా బ్రతుకు నేపథ్యాన్ని ముంచేసి జ్ఞాపకాల వారధిని ముట్టడిస్తోంది. ఆ క్రమంలో నాయుడయ్య 'నీకలు' క్రమంగా నా ఆలోచనల క్రీనీడలో ఒదిగి మసకబారుతుంటుంది. అయినా ఓ నేపథ్యం కల్గిన వ్యక్తిగా ముందు మా నాన్న గోవిందుకు తద్వారా నాకు పెద్ద దిక్కుగా నిలిచాడాయన.

'గోవిందూ ! నారుమడి తడి ఆరిపోతోంది. బోరింగు తిప్పందే మడిలోకి నీరు ఎక్కేటట్లు లేదు. కట్టు బిగించు. నేనొచ్చి కట్టడి చేస్తాను'. నాన్నకు పని పురమాయించేవాడు పెద్దయ్య. ఆ పురమాయింపులో దర్పం ఉండేది కాదు. తానూ ఒకడిగా కలివిడిగా తిరగాడే కామందును చూస్తూంటే ఆ దగ్గరితనం నాకు బాగా నచ్చేది.

నిజం చెప్పాలంటే నాయుడయ్య కమతంలో మా నాన్న పాలేరు. అయినా ఆయన దృష్టి అలా ఉండేది కాదు. అందుకే మా మనుషులకి ఆయన పెద్దయ్య.

"దేశాల హద్దులు చెరిగి సంస్కృతి, అవసరం ఖండాంతరాలను తాకితే ప్రపంచం చిన్నదైపోతుంది. దూరాలు అప్పుడు సమసిపోతాయి. ఎల్లలు మసకబారి స్వదేశీ విదేశీ అంటూ చిన్న చిన్న సంస్కృతులు, వాటి తాలూకు ఆశలు విచ్ఛిన్నమై కొన్ని విధానాల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది. కట్టుబాట్లు కట్టలు త్రెంచుకొని ఒకచోట అభివృద్ధి మరొకచోటికి ప్రవహిస్తుంది. ఒకచోట శ్రమశక్తికి మరొకవైపు ఆదరణ లభిస్తుంది. పరిణామం మంచిగా తోచినా చేతివృత్తులు, సున్నితమైన సంస్కృతుల విధ్వంసానికి చాలా అవకాశముంది. ఆ మహా రహదారుల క్రీనీడలో కాలిబాటలు అణగారిపోయి మూలాలు సమసిపోయే ప్రమాదముంది."

ఆనాటి గ్రామస్థాయి సభలో నాయుడయ్యగారి ఉపన్యాసం ఎందరినో ఆలోచింపజేసింది. అంతకన్నా అక్కడున్న సభికుల్ని ఒక్క కుదుపు కుదిపి సుదీర్ఘ చర్చకు తెరతీసింది. ఎవరిదేశం, మనుగడ వారికుండగా ఇతరుల ప్రభావం ఏ మాత్రం వీలుకాదన్నది వారి ఉద్దేశ్యం.

పోను పోను కొంత ప్రతిఘటన ఎదురై పెద్దయ్యను చిక్కుల్లోకి నెట్టే పరిస్థితి ఏర్పడింది. అప్పుడు చిన్నవాడినైనా వాళ్ళకి ఎదురొడ్డి నిలిచాను. నేను తనకు బాసటగా నిలిచేసరికి ఆయన పొంగిపోయాడు.

'రాజూ ! నువ్వు నా వాడివిరా !!' అంటూ దగ్గరకు తీసుకున్నాడు. అప్పటినుండీ నాయుడయ్యకు నేనంటే తెలియని ప్రేమాభిమానాలు ఏర్పడ్డాయి. నేనన్నా నా మాట అన్నా ప్రాణమిచ్చేవాడు.

'గోవిందూ ! పోలిరాజు నిజంగా రాజవుతాడు. నేను చెప్పే మాట తంగా అయి తీరుతుంది.' చెరుకుతోటలోని ముదిరిన గడను తన బలమైన మధ్య బిగించి తీపిని ఆస్వాదిస్తూ అంటూంటే ఆ మాధుర్యం మా మనసులకూ ి.

'అంతా నీ అభిమానం పెద్దయ్యా !' నాన్న పరవశించిపోయాడు. 'వీణ్ణి చదివించు. శృతిమూర్తి ఎంతో వీడూ అంతే నాకు. కాలేజి ఖర్చులకు ఈ ద్దయ్య నీకు అండగా ఉండనే ఉన్నాడు.'

నాయుడయ్య ప్రోత్సాహం లేకపోతే పై చదువులు చదివేవాణ్ణి కాదు. ఈ రోజు ఈ మాత్రం స్థాయిలో ఉన్నానంటే అంతా ఆయన చలవే !

మా ముత్యాల పురం ఇప్పుడు చాలాముందు కెళుతోందని చెప్పగలను. పారిశ్రామికంగా ఎదిగిపోయింది. ఓ విదేశీ కంపెనీ పెట్టుబడులతో పెద్ద కెమికల్ ఫ్యాక్టరీ వచ్చి ఊరి స్వరూపాన్నే మార్చేసింది. ఆ ఫ్యాక్టరీలో ఈనాడు నే ఫ్యాక్టరీ పర్సనల్ మేనజరుగా ఉన్నాను.

అమెరికాలో స్థిరపడ్డ శృతిమూర్తి మా యూనిట్‌కి చీఫ్ కన్సల్టెంట్ మా నాయుడయ్యగారి అబ్బాయి మా కంపెనీ పెరుగుదలకు ఎంతో సహకరిస్తున్నాడు.

అమ్మా నాన్న కాలం చేసి చాలా కాలం అయిపోయింది. ఊరు కూడా పూర్తిగా మారిపోయింది. అప్పట్లో నాకు సెంటిమెంట్లు బాగానే ఉండేవి. కానీ

## ప్రయత్నం

సాయంత్రం ఆనందంగా తిరిగి వెడుతున్న పిచ్చుకలను
నేను ఒక అశుభమైన ప్రశ్న అడగాలనుకుంటాను -
అసలు అవి చావడానికి ఎటు వెడుతున్నాయి ?
కానీ అవేమో నన్ను చూసీ చూడనట్టు,
పార్కులోని చల్లని బెంచిపై శూన్య దృక్కులతో
కూచున్న ముసలివాణ్ణి దాటుకుంటూ
స్కూలునుంచి ఇంటికెడుతున్న అమ్మాయిల్లా వెళ్ళిపోతాయి !

పిచ్చుకల చావు నాకు ఒక రహస్యమే -
అయితే వేలాడే పంజరంలోని పక్షుల పంజా నుంచి
చివుకులను లాగేయడం ఎంత కఠినమో అయినా
వాటి చావుగురించి కాదు నేచెబుతున్నది,
ఎగురుతూ హఠాత్తుగా విద్యుత్ తీగల్లోనూ -
మోటారు కార్ల చక్రాల క్రిందనూ చిక్కిన కాకుల శరీరాల నుంచి
చావును అర్థం చేసుకునే ప్రయత్నం కూడా చేయను -
కారణమేమిటంటే మనుష్యుల వల్ల మనుష్యుల వస్తువుల మూలంగా
చచ్చిపోయే పిచ్చుకల మృత్యువు నా విషయం కాదు !

ఆఖరి సారిగా ఎగిరేముందు
తనకిది చివరిసారిగా ఎగరడమని నిశ్చయించుకునే -
ఆ క్షణంలోని పిచ్చుకని నాకు చూడాలని లేదు,
ఆ పిచ్చుక మునుపటిలానే
గడియారాల నుంచి దేశపటాల మీంచి ఎగిరిపోతుంది
అసంభవమనిపించే ఒక వృక్షంపై
కూచునే చోటు కోసం ఎగిరొచ్చి
అదృశ్యమయ్యే పిచ్చుకలా మారిపోతుంది.
అసలు నేను పిచ్చుకల సంకల్పాన్ని లేదా
ఎగిరే శక్తిని పొందలేనని తెలుసుకాబట్టి
నేను చూడాలనే అనుకుంటాను.
నేను నా మృత్యువులో కేవలం వాటి-
ప్రయత్న బలాన్ని మాత్రం కోరుకుంటాను !

హిందీ మూలం : విష్ణుఖరే
తెలుగు సేత : నిఖిలేశ్వర్

## చినుకులు -ఏవిఎమ్



అన్ని పార్టీలకు మీరే ప్రచారం చేస్తున్నారు? మీరు ఎవరికి ఓటు వేస్తారు?

ఆడినమాట తప్పం మంత్రిగారూ! అన్ని పార్టీ గుర్తుల మీదా ఓటేస్తాం!!

ఎదుగుదల, సంపాదన అనేవి లక్ష్యంగా నిర్ణయించుకున్న తర్వాత అవన్నీ నన్ను వీడిపోయాయి. వాటి గురించి ఆలోచిస్తే ఏదో పిచ్చిగా అన్పిస్తోందిప్పుడు.

హైదరాబాద్‌లో వృద్ధాశ్రమంలో కాలం వెళ్ళబుచ్చుతున్న నాయుడయ్యను చాలాకాలం తర్వాత చూడ్డానికి వెళుతున్నానంటే ఓ విధమైన ఉద్విగ్నంగా ఉంది నాకు. గతం తాలూకు ఆలోచనలు ఒకదాని వెనుక మరొకటి జతకడుతున్నాయి. నా బాల్యం తాలూకు మధురమైన స్మృతిపథం దానిలో ఇమిడి ఉంది. దానిని మరొక్కసారి మననం చేసుకోగల్గిన పతాక సన్నివేశమిది.

శృతిమూర్తి ఫోన్ చేసిన మీదట నాయుడయ్యను కలుసుకోబోతున్నాను. ఆయన ఇప్పుడెలా ఉన్నాడో !

'సంరక్ష హోమ్ ఫర్ ఓల్డ్ పీపుల్' భాగ్యనగర శివార్లలోని విశాలమైన ప్రాంగణంలో అది నెలకొల్పబడి ఉంది. సంఘంలో పరపతి కలవారు నిర్వహిస్తున్నట్లు ఉంది. ప్రతీదీ కాస్ట్లీ గా అగుపిస్తోంది. నోటీసు బోర్డులోని వృద్ధుల ఎడ్రస్సులు అన్నీ పరికించి చూశాను. చాలామందివారి వారి పిల్లలు ఇతర దేశాలలో స్థిరపడగా తమ వార్ధక్య జీవితాలను వెళ్ళబుచ్చుతున్నారు.

సరాకుల నాయుడయ్య పేరు చెప్పేసరికి మేనేజరు నన్ను అటుగా తీసుకెళ్ళాడు.

పెద్దయ్యను చూడగానే నాకు తెలీయకుండానే కనుకొలనుల్లో నీళ్ళు చిప్పిల్లినాయి. తొంభై సంవత్సరాలు పైబడ్డ వయస్సులో భౌతికంగా బాగా కుచించుకు పోయి ఉన్నాడు. చిక్కి శల్యమై మంచానికి కరుచుకు పోయి పడుకున్నాడు.

'ఇంత లేటు వయసులోను ఆయన పనులు ఆయనే చేసుకుంటారు' మేనేజరు కితాబు నన్ను ఆలోచింపజేస్తోంది. శృతిమూర్తి ఈనాడు అమెరికాలో పెద్ద ప్రొఫెషనల్. దేశాంతరాల్లోని ఖ్యాతికి పట్టుకొమ్మగా ఎదిగిన అతగాడి కన్నతండ్రి ఇలా ఏకాకిగా అనాథ ఆశ్రమంలో మగ్గుతూ....

మనస్సు చివుక్కుమంది.

'సంవత్సరం నుండి వినికిడి బాగా మందగించింది. చూపు మాత్రం చక్కగా ఉంది. రోజూ పేపరు ఆసాంతం చదువగల్గుతాడు.' మేనేజరు మాటలు నాకు విన్పించడం మానేశాయి.

పెద్దయ్యనే చూస్తూ ఉండిపోయాను. చిన్న రూమ్. చిన్నమంచం ప్రక్కన మందుల కిట్టు, పైన సీలింగ్ ఫ్యాను, గోడ బీరువా... ఎక్కడో పొరుగూరులోని తాత్కాలిక నివాసం లాగ ఉంది అక్కడ.

'ఎవరూ !' కళ్ళని పత్తికాయల్లా చేసుకొని, చూపుకి చేతులు అడ్డు పెట్టి పట్టి పట్టి చూస్తూ అన్నాడు.

"నేను పెద్దయ్యా ! గోవిందు కొడుకుని !!'

'విన్పించడంలా !' కుడి చెవిని నా దగ్గరకు జేరుస్తూ అన్నాడు.

'ముత్యాల పురం గోవిందు కొడుకు పోలిరాజుని'

'మా గోవిందు గాడి కొడుకువా !' ఆయన కళ్ళల్లో ఆనందం కట్టలు తెంచుకుంటోంది.

'మీ నాన్న ఎలా ఉన్నాడు'

'.....................'

'అవునయ్యా ! శృతిమూర్తి మిమ్మల్ని పలకరించి రమ్మన్నాడు' నెమ్మదిగా అన్నాను.

'వాడు అమెరికాలో ఉంటాడు. కన్నవాడిని చూడ్డానికి తీరిక చిక్కదు మరి. అప్పుడప్పుడు ఎవరినో ఒకరిని చూసి రమ్మనమని పంపి చేతులు కడుక్కుంటాడు'

'పోనీ మీరే అమెరికా వెళితే పోలా !'

'పోయి కుదరక వచ్చేశాము. దేశం కాని దేశం. బ్రతికినన్నాళ్ళు ఇక్కడే కాలం వెళ్ళబుచ్చాలని....'

నన్ను చూసే సరికి కొండంత అండ దొరికి నంత సంబర పడుతున్నాడు. పళ్ళూడిన ఆయన బోసినోట గతం తాలూకు తీపిజ్ఞాపకాల సంబరాలు పరంపరలుగా పరుగులు తీస్తున్నాయి.

'ముత్యాలపురం వదిలేసి ముప్ఫై ఏళ్ళు దాటిపోయింది. ఊరు ఎలా ఉంది. గరువుమీది ఊట చెరువు చేపలపాట ఈమారు ఎవరికి పోయింది!

'.....................'

'ఎంతకు పోయి ఉంటది'

'తెలీదు'

'కమ్మరి కనకాచారి ఎలా ఉన్నాడు. వాడి భార్యకి అప్పట్లో మశూచి సోకింది ఇప్పుడెలా ఉందో!!

'.....................'

వడ్లా బత్తు బ్రహ్మం వడ్రంగి పని బాగా సాగుతోందా? మా రెండు ఎడ్ల బండి చక్రాలకు ఇరుసు ఎప్పుడూ సాగేసి పెట్టేవాడు.

'.....................'

'కుమ్మరి కుటుంబరావు ఎలా ఉన్నాడు ?'

'.....................'

'ఆ రోజుల్లో గురువారం సంతలో కుటుంబరావు కుండలకి భలే గిరాకీ ఉండేది.'

'.....................'

'మేదర పనులు జేసేవాడు ధనరాజు, వ్యాపారం బాగా సాగుతోందా?'

'.....................'

మరిచాను. ముతక బట్టలు నేసి పడేసే సింహాద్రి ఎలా ఉన్నాడు? మగ్గం మార్చాడా, అలాగే ఇక్కట్లు పడుతున్నాడా. వాడిని అడిగానని చెప్పు.

'.....................'

'కంసాలి భద్రయ్య ఆరోగ్యంగా తిరుగుతున్నాడా?'

ఆ ఊరిలోని ప్రతి ఒక్కరినీ పేరు పేరునా తలుచుకొని మురిసిపోతున్నాడు నాయుడయ్య.

ఆయన మాటలన్నింటికీ తల ఊపుతున్నాను. కానీ నాలో వివేకం లేదు. కారణం ఇప్పుడు వాళ్ళందరూ కాలం చేశారు. నిజం చెప్పాలంటే ఆ ఊరులో కూడ చేతి వృత్తులన్నీ ఎప్పుడో అంతరించి పోయాయి. ప్రపంచీకరణ పుణ్యమా అంటూ కుల వృత్తులు, చేతి పనులు అన్నీ అన్నిచోట్లా ఛిద్రమై పోయాయి. నా మనసు పరి పరి విధాల పోతోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ పరిణామ దశలో

నాయుడయ్యలోని ఆర్తి నన్ను కదిలించి వేస్తోంది.

ముసలితనపు క్రీనీడ పెద్దయ్యను పూర్తిగా కమ్మేసి ఉంది. కానీ సొంత ఊరుపట్ల, సంస్కృతి పట్ల మమకారం ఆయన్ని అంత మాత్రంగానైనా నిలబెడుతున్నట్లుగా ఉంది.

శృతిమూర్తి గురించి వివరాలు చెప్ప బోయాను.

కన్న కొడుకు గురించిన ఉత్సాహం ఆయన ముఖంలో ఏమీ కానరావడం లేదు. ఆయన మౌనమే సమాధానం చెప్తోంది.

'సారు ! రెండునెలల్లో ఇండియాకి రాబో తున్నారు. అప్పుడొచ్చి కలుస్తాననిచెప్పారు' చెవిలో పెద్దగాచెప్పాను.

'ముత్యాలపురం విషయాలు చెప్పు ! కాలువ ఎగువ భూములకి నీరు అందుతోందా ? లేకబోతే సర్కారుకి అర్జీ పెట్టి పడెయ్యాలి. ఊరికే ఊరుకుంటే నారు మళ్ళు కాస్తా ఎండిపోగలవు.

'.......................'

'రచ్చబండ ప్రాంతం ఎలాగుంది. అప్పట్లో కేతా వెంకన్న కొంతభాగాన్ని ఆక్రమించేసుకున్నాడు. ఆ గొడవ సమసిపోయిందా లేదా !

'...................'

'దిగువ వీధిలోని మావుళ్ళమ్మ ఉత్సవాలు బాగా సాగుతున్నాయా లేవా ! అప్పట్లో రాఘవులు బాగా పూనుకొని చేసేశాడు.

'......................'

పెద్దయ్యకు అన్నీ గుర్తే. జ్ఞాపకం తెచ్చుకొని అన్నీ ఏకరువు పెడుతున్నాడు. వణుకుతున్న స్వరంతో పుట్టిన ఊరిని అణువణువూ స్పృశించి పులకిస్తున్నాడు.

నాకు మటుకు చాలా దిగాలుగాను, సిగ్గు గానూ అన్పిస్తోంది. ప్రపంచీకరణకు ముందు చాలా సంవత్సరాల క్రిందటే రాబోయే ముప్పును ఊహించి పలికిన ఆ మాటలు నా గుండెల్ని చిదిమేస్తున్నాయి. వాస్తవంగా ఆయన చెబుతున్న మనుషులు గాని, ప్రాంతాలు గాని ఇప్పుడు మిగిలి లేవు. ఇంకా చెప్పాలంటే అప్పటికీ ఇప్పటికీ తరాలే మారి పోయాయి. ఇకపోతే మా కెమికల్ ఫ్యాక్టరీ పుణ్యమా అంటూ ఆ ఊరి స్వరూపమే మారి పోయింది. ఇంకా చెప్పాలంటే ప్రపంచీకరణ తాలూకు పారి శ్రామికీకరణ పుణ్యమా అంటూ ముత్యాలపురం గ్రామంతో భాటు ఆ చుట్టు ప్రక్కల నాలుగు గ్రామాలు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఎగువ భూమీ లేదు. రచ్చబండా లేదు. దిగువ వీధి, మావుళ్ళమ్మ సంబరం అన్నీ నేలమట్టం కాబడ్డాయి.

మా మేనేజ్‌మెంటు ఆ ఊరివాళ్ళందరికీ నష్టపరిహారం చెల్లించేసి వలసల్ని ప్రోత్సహించింది. ఆ ప్రక్రియలో శృతిమూర్తి పాత్ర ఎక్కువనే చెప్పాలి. పచ్చదనాన్ని కాపాడుతూ, ఊరిని రెండు చేతులతో కాపాడే పారే పంటకాలువ, మెరిసే ఊట చెరువూ కూడ ఇప్పుడు ఫ్యాక్టరీ వ్యర్థ పదార్థాల్ని నిల్వజేసే ట్యాంకర్లుగా రూపాంతరం చెందాయి.

ఇంతకు ముందెన్నడూ లేని నీటిసమస్య ఇప్పుడు బాగా ప్రబలుతోంది. మా కాలనీకి త్రాగు నీటిని ట్యాంకర్లతో సప్లై చేస్తున్నాము. విదేశీ టెక్నా లజీతో రూపు దిద్దుకున్న పారిశ్రామికవాడ అది. అపూర్వమైన ఓ ప్రాచీన సంస్కృతిని పూర్తిగా హరించి వేసింది. దానిలో శృతిమూర్తి, నేనూ కూడ పూర్తి బాధ్యులమే.

'రాజూ ! కన్నకొడుకు ఎక్కడో ఎగువ దేశాల్లో కాలం వెళ్ళబుచ్చుతున్నాడు. కాటికి కాళ్ళు జాపిన వాణ్ణి. పోయేలోగా ఒక్కసారి నేను పుట్టిన గడ్డను కనులారా చూడాలనుందిరా ! తీసికెళ్ళగలవా !!'

నాకు నోటమాట రావడం లేదు. అసలు ఆయన చూడడానికి అక్కడ ఏమి మిగిలి ఉంది కనుక!

అక్కడ నుండి ఎప్పుడు బయటపడదామా అన్న ఆతృత నాలో ఎక్కువవుతోంది. నాయుడయ్యలోని హృదయ సౌందర్యం, మమకారం పచ్చదనంతో సజీవంగా నిలిచి ఉన్నాయి. ఆయన కోరిన ప్రాంతాల్ని... మనషుల్ని తానిప్పుడు ఎక్కడి నుండి తీసుకురాగలడు? నా బుర్ర మొద్దుబారిపోతోంది !

'పెద్ద అల వచ్చి చిన్న చేపలమీద విషపు తుంపరల్ని చల్లేస్తూంది' అన్న అప్పటి ఆయనమాట ఇప్పుడు సజీవ దృశ్యమై నిలుస్తోంది.

ఆ విధ్వంసంలో నేనూ ఓ భాగస్వామినే ! కానీ ఇప్పుడు నేనేమి చేయగలను.

ఆ ఊరును చుట్టేసి రావాలని చిన్న కుర్రాడిలా ప్రాధేయ పడుతున్నాడు.

'అలాగే పెద్దయ్యా ! త్వరలో నువ్వు ముత్యాల పురం చూస్తావు !!' అంటూ ఆయన చేతిలో చేయి వేశాను. వెన్నులో చిన్నగా వణుకు మొదలవుతోంది నాకు. చేతిలో ఒట్టు వేశానే గాని అది జీవంగానా... నిర్జీవంగానా అన్న సంశయం నాలో !

ఆ వయసులో గతాన్ని ఊపిరిగా చేసుకొని బ్రతికే పెద్దయ్య ఇప్పటి వాస్తవాల్ని చూస్తే తట్టుకో గలడా ? నాలో పెల్లుబుకుతున్న సెంటిమెంట్‌ని నేనే చిదిమేసుకుంటున్నాను.

'సెప్పర్' అని బాధా తప్త హృదయంతో నన్ను నేను సర్ది చెప్పుకోక తప్పడం లేదు.




డా॥ ద్వా.నా. శాస్త్రి షష్టిపూర్తి అభినందన సంచికను ఆవిష్కరిస్తున్న శ్రీ గొల్లపూడి మారుతీరావు. చిత్రంలో డా॥సిమ్మన్న, డా॥బి.ఎన్.రెడ్డి, డా॥ ధర్మవరపు సుబ్రహ్మణ్యం, డా॥ సి.నా.రె, డా॥ ద్వా.నా.శాస్త్రి, డా॥ పాలకుర్తి మధుసూదన్‌రావులను చూడవచ్చు.